# ఆదికాండము 31 వ అధ్యాయము

## యాకోబు రహశ్యముగా లాబాను దగ్గర నుండి నిష్క్రమణ

లాబాను కుమారులు- మన తండ్రికి కలిగినది యావత్తును యాకోబు తీసికొని, మన తండ్రికి కలిగిన దానివలన ఈ యావదాస్తి
సంపాదించెనని చెప్పుకొనిన మాటలు యాకోబు వినెను. 2 మరియు అతడు లాబాను ముఖము చూచినప్పుడు అది నిన్న మొన్న
ఉండినట్లు అతనియెడల ఉండలేదు. 3 అప్పుడు యెహోవా- నీ పితరుల దేశమునకు నీ బంధువుల యొద్దకు తిరిగి వెళ్లుము; నేను నీకు
తోడైయుండెదనని యాకోబుతో చెప్పగా 4 యాకోబు పొలములో తన మందయొద్దకు రాహేలును లేయాను పిలువనంపి వారితో
యిట్లనెను. 5 - మీ తండ్రి కటాక్షము నిన్న మొన్న నామీద ఉండినట్లు ఇప్పుడు నామీద నుండలేదని నాకు కనబడుచున్నది; అయితే
నా తండ్రియొక్క దేవుడు నాకు తోడైయున్నాడు; 6 మీ తండ్రికి నా యావచ్ఛక్తితో కొలువుచేసితినని మీకు తెలిసేయున్నది. 7 మీ తండ్రి
నన్ను మోసపుచ్చి పదిమార్లు నా జీతము మార్చెను; అయినను దేవుడు అతని నాకు హానిచేయనియ్యలేదు. 8 అతడు-పొడలు గలవి నీ
జీతమగునని చెప్పినయెడల అప్పుడు మందలన్నియు పొడలు గల పిల్లలనీనెను. చారలుగలవి నీ జీతమగునని చెప్పినయెడల అప్పుడు
మందలన్నియు చారలుగల పిల్లలనీనెను. 9 అట్లు దేవుడు మీ తండ్రి పశువులను తీసి నాకిచ్చెను. 10 మందలు చూలుకట్టు కాలమున
నేను స్వప్నమందు కన్నులెత్తి చూడగా గొఱ్ఱెలను దాటు పొట్టేళ్లు చారలైనను పొడలైనను మచ్చలైనను గలవైయుండెను. 11 మరియు
ఆ స్వప్నమందు దేవునిదూత-యాకోబూ అని నన్ను పిలువగా-చిత్తము ప్రభువా అని చెప్పితిని. 12 అప్పుడు ఆయన- నీ కన్నులెత్తి
చూడుము; గొఱ్ఱెలను దాటుచున్న పొట్టేళ్లన్నియు చారలైనను పొడలైనను మచ్చలైనను గలవి; ఏలయనగా లాబాను నీకు చేయుచున్నది
యావత్తును చూచితిని 13 నీవెక్కడ స్తంభము మీద నూనె పోసితివో, యెక్కడ నాకు మ్రొక్కుబడి చేసితివో ఆ బేతేలు దేవుడను నేనే.
ఇప్పుడు నీవు లేచి యీ దేశములోనుండి బయలుదేరి నీవు పుట్టిన దేశమునకు తిరిగి వెళ్లుమని నాతో చెప్పెననెను. 14 అందుకు రాహేలు
ను లేయాయు-యింక మాతండ్రి యింట మాకు పాలు పంపు లెక్కడివి? 15 అతడు మమ్మును అమ్మివేసి, మాకు రావలసిన ద్రవ్యమును
బొత్తుగా తినివేసెను. 16 దేవుడు మా తండ్రి యొద్దనుండి తీసివేసిన ధనమంతయు మాదియు మా పిల్లలదియునైయున్నది గదా?
కాబట్టి దేవుడు నీతో చెప్పినట్లెల్ల చేయుమని అతని కుత్తర మియ్యగా 17యాకోబు లేచి తన కుమారులను తన భార్యలను ఒంటెల
మీదనెక్కించి 18 కనాను దేశమునకు తన తండ్రియైన ఇస్సాకు నొద్దకు వెళ్లుటకు తన పశువులన్నిటిని, తాను సంపాదించిన సంపద
యావత్తును, పద్దనరాములో తాను సంపాదించిన ఆస్తి యావత్తును తీసికొని పోయెను. 19 లాబాను తన గొఱ్ఱెలబొచ్చు కత్తిరించుటకు
వెళ్లియుండగా రాహేలు తన తండ్రి యింటనున్న గృహదేవతలను దొంగిలెను. 20 యాకోబు తాను పారిపోవుచున్నానని సిరియావాడైన
లాబానునకు తెలియచేయక పోవుట వలన అతని మోసపుచ్చినవాడాయెను. 21 అతడు తనకు కలిగినదంతయు తీసికొని పారిపోయెను.
అతడు లేచి నది దాటి గిలాదను కొండ తట్టు అభిముఖుడై వెళ్లెను.

**Chapter 31 :*Jacob departs secretly.*** 31:1 And he heard the words of Laban’s sons, saying, Jacob hath taken
away all that *was* our father’s; and of *that* which *was* our father’s hath he gotten all this glory. 31:2 And Jacob beheld the
countenance of Laban, and, behold, it *was* not toward him as before. 31:3 And the LORD said unto Jacob, Return unto the land of
thy fathers, and to thy kindred; and I will be with thee. 31:4 And Jacob sent and called Rachel and Leah to the field unto his
flock, 31:5 And said unto them, I see your father’s countenance, that it *is* not toward me as before; but the God of my father hath
been with me. 31:6 And ye know that with all my power I have served your father. 31:7 And your father hath deceived me, and
changed my wages ten times; but God suffered him not to hurt me. 31:8 If he said thus, The speckled shall be thy wages; then all
the cattle bare speckled: and if he said thus, The ringstraked shall be thy hire; then bare all the cattle ringstraked. 31:9 Thus God
hath taken away the cattle of your father, and given *them* to me. 31:10 And it came to pass at the time that the cattle conceived,
that I lifted up mine eyes, and saw in a dream, and, behold, the rams which leaped upon the cattle *were* ringstraked, speckled, and
grisled. 31:11 And the angel of God spake unto me in a dream, *saying,* Jacob: And I said, Here *am* I. 31:12 And he said, Lift up
now thine eyes, and see, all the rams which leap upon the cattle *are* ringstraked, speckled, and grisled: for I have seen all that
Laban doeth unto thee. 31:13 I *am* the God of Bethel, where thou anointedst the pillar, *and* where thou vowedst a vow unto me:
now arise, get thee out from this land, and return unto the land of thy kindred. 31:14 And Rachel and Leah answered and said
unto him, *Is there* yet any portion or inheritance for us in our father’s house? 31:15 Are we not counted of him strangers? for he
hath sold us, and hath quite devoured also our money. 31:16 For all the riches which God hath taken from our father, that *is* ours,
and our children’s: now then, whatsoever God hath said unto thee, do. 31:17 Then Jacob rose up, and set his sons and his wives
upon camels; 31:18 And he carried away all his cattle, and all his goods which he had gotten, the cattle of his getting, which he
had gotten in Padan-aram, for to go to Isaac his father in the land of Canaan. 31:19 And Laban went to shear his sheep: and
Rachel had stolen the images that *were* her father’s. 31:20 And Jacob stole away unawares to Laban the Syrian, in that he told
him not that he fled. 31:21 So he fled with all that he had; and he rose up, and passed over the river, and set his face *toward* the
mount Gilead.

## లాబాను వెంటబడి యాకోబును కలిసి

22 యాకోబు పారిపోయెనని మూడవ దినమున లాబానుకు తెలుపబడెను. 23 అతడు తన బంధువులను వెంటబెట్టుకొని, యేడు దినముల ప్రయాణమంత దూరము అతని తరుముకొనిపోయి, గిలాదు కొండమీద అతని కలిసికొనెను. 24 ఆరాత్రి స్వప్నమందు దేవుడు సిరియావాడైన లాబాను నొద్దకు వచ్చి- నీవు యాకోబుతో మంచిగాని చెడ్డగాని పలుకకుము జాగ్రత్త సుమీ అని అతనితో చెప్పెను. 25 లాబాను యాకోబును కలిసికొనెను. యాకోబు తన గుడారము ఆ కొండ మీద వేసికొని యుండెను; లాబానును తన బంధువులతో గిలాదు కొండమీద 26 గుడారము వేసికొనెను. అప్పుడు లాబాను యాకోబుతో- నీవేమి చేసితివి? నన్ను మోసపుచ్చి, కత్తితో చెరపట్టబడిన వారినివలె నా కుమార్తెలను కొనిపోవనేల? 27 నీవు నాకు చెప్పక రహస్యముగా పారిపోయి నన్ను మోసపుచ్చితి వేల? సంభ్రమముతోన పాటలతోను మద్దెలతోను సితారాలతోను నిన్నుసాగనంపుదునే. 28అయితే నీవు నా కుమారులను నాకుమార్తెలను నన్ను ముద్దు పెట్టు కొననియ్యక పిచ్చిపట్టి యిట్లు చేసితివి. 29 మీకు హాని చేయుటకు నాచేతనవును; అయితే పోయిన రాత్రి మీ తండ్రి యొక్క దేవుడు- నీవు యాకోబుతో మంచిగాని చెడ్డగాని పలుకకుము జాగ్రత్త సుమీ అని నాతో చెప్పెను. 30 నీ తండ్రియింటి మీద బహు వాంఛగల వాడవై వెళ్లగోరిన యెడల వెళ్లుము, నా దేవతల నేల దొంగిలితివనగా31 యాకోబు -నీవు బలవంతముగా నా యొద్ద నుండి నీ కుమార్తెలను తీసికొందువేమో అనుకొని భయపడితిని 32 ఎవరియొద్ద నీ దేవతలు కనబడునోవారు బ్రదుకకూడదు. నీవు నా యొద్దనున్న వాటిని మన బంధువుల యెదుట వెదకి నీ దానిని తీసికొనుమని లాబానుతో చెప్పెను. రాహేలు వాటిని దొంగిలెనని యాకోబునకు తెలియలేదు. 33 లాబాను యాకోబు గుడారములోనికి లేయా గుడారములోనికి వెళ్లెను. 34 రాహేలు ఆ విగ్రహములను తీసికొని ఒంటె సామాగ్రిలో పెట్టి వాటిమీద కూర్చుండెను. కాగా లాబాను ఆ గుడార మందంతటను తడవి చూచినప్పటికని అవి దొరకలేదు. 35 ఆమె తన తండ్రితో- తమ యెదుట నేను లేవలేనందున తాము కోప పడకూడదు; నేను కడగానున్నానని చెప్పెను. అతడెంత వెదకినను ఆ విగ్రహములు దొరకలేదు.

***Laban pursues Jacob.*3**31:22 And it was told Laban on the third day that Jacob was fled. 1:23 And he took his brethren with him, and pursued after him seven days' journey; and they overtook him in the mount Gilead. 31:24 And God came to Laban the Syrian in a dream by night, and said unto him, Take heed that thou speak not to Jacob either good or bad. 31:25 Then Laban overtook Jacob. Now Jacob had pitched his tent in the mount: and Laban with his brethren pitched in the mount of Gilead. 31:26 And Laban said to Jacob, What hast thou done, that thou hast stolen away unawares to me, and carried away my daughters, as captives *taken* with the sword? 31:27 Wherefore didst thou flee away secretly, and steal away from me; and didst not tell me, that I might have sent thee away with mirth, and with songs, with tabret, and with harp? 31:28 And hast not suffered me to kiss my sons and my daughters? thou hast now done foolishly in so doing. 31:29 It is in the power of my hand to do you hurt: but the God of your father spake unto me yesternight, saying, Take thou heed that thou speak not to Jacob either good or bad. 31:30 And now, *though* thou wouldest needs be gone, because thou sore longedst after thy father's house, *yet* wherefore hast thou stolen my gods? 31:31 And Jacob answered and said to Laban, Because I was afraid: for I said, Peradventure thou wouldest take by force thy daughters from me. 31:32 With whomsoever thou findest thy gods, let him not live: before our brethren discern thou what *is* thine with me, and take *it* to thee. For Jacob knew not that Rachel had stolen them. 31:33 And Laban went into Jacob's tent, and into Leah's tent, and into the two maidservants' tents; but he found *them* not. Then went he out of Leah's tent, and entered into Rachel's tent. 31:34 Now Rachel had taken the images, and put them in the camel's furniture, and sat upon them. And Laban searched all the tent, but found *them* not. 31:35 And she said to her father, Let it not displease my lord that I cannot rise up before thee; for the custom of women is upon me. And he searched, but found not the images.

## యాకోబు తిరుగుబాటు

36 యాకోబు కోపపడి లాబానుతో వాదించి అతనితో- నీవిట్లు మండిపడి నన్ను తరుమనేల? నేను చేసిన ద్రోహమేమి? పాపమేమి? 37 నీవు నా సమస్త సామగ్రి తడివి చూచిన తరువాత నీ యింటి వస్తువులన్నిటిలో ఏది దొరికెను? నా వారి యెదుటను నీ వారియెదుటను అది యిటు తెచ్చిపెట్టుము; వారు మన ఉభయుల మధ్య తీర్పు తీర్చుదురు. 38 ఈ యిరువది యేండ్లు నేను నీయొద్ద నుంటిని. నీ గొఱ్ఱెలైనను మేకలైనను ఈచుకొని పోలేదు, నీ మంద పొట్టేళ్ళను నేను తినలేదు. 39 దుష్ట మృగములచేత చీల్చబడినదానిని నీ యొద్దకు తేక, ఆనష్టము నేనే పెట్టుకొంటిని. పగటియందు దొంగిలింప బడినదానినేమి రాత్రియందు దొంగిలింపబడినదాని నేమి నా యొద్ద పుచ్చుకొంటివి; నేను ఈలాగుంటిని. 40 పగటి యెండకును రాత్రి మంచుకును నేను క్షీణించిపోతిని; నిద్ర నా కన్నులకు దూరమాయెను. 41 ఇదివరకు నీ యింటిలో ఇరువది యేండ్లు ఉంటిని. నీ యిద్దరి కుమార్తెల నిమిత్తము పదునాలుగేండ్లును, నీ మంది నిమిత్తము ఆరేండ్లును నీకు కొలువు చేసితిని. అయినను నీవు నా జీతము పదిమారులు మార్చితివి. 42 నా తండ్రి దేవుడు, అబ్రాహాము దేవుడు, ఇస్సాకు భయపడిన దేవుడు నాకు తోడైయుండనియెడల నిశ్చయముగా నీవు నన్ను వట్టి చేతులతోనే పంపివేసియుందువు దేవుడు నా ప్రయాసమును నా చేతుల కష్టమును చూచి, పోయిన రాత్రి నిన్ను గద్దించెనని లాబానుతో చెప్పెను.

***Jacob's complaint of Laban's conduct.*** 31:36 And Jacob was wroth, and chode with Laban: and Jacob answered and said to Laban, What *is* my trespass? what *is* my sin, that thou hast so hotly pursued after me? 31:37 Whereas thou hast searched all my stuff, what hast thou found of all thy household stuff? set *it* here before my brethren and thy brethren, that they may judge betwixt us both. 31:38 This twenty years *have* I *been* with thee; thy ewes and thy she goats have not cast their young, and the rams of thy flock have I not eaten. 31:39 That which was torn *of beasts* I brought not unto thee; I bare the loss of it; of my hand didst thou require it, *whether* stolen by day, or stolen by night. 31:40 *Thus* I was; in the day the drought consumed me, and the frost by night; and my sleep departed from mine eyes. 31:41 Thus have I been twenty years in thy house; I served thee fourteen years for thy two daughters, and six years for thy cattle: and thou hast changed my wages ten times. 31:42 Except the God of my father, the God of Abraham, and the fear of Isaac, had been with me, surely thou hadst sent me away now empty. God hath seen mine affliction and the labour of my hands, and rebuked *thee* yesternight.

## లాబాను యాకోబుల మధ్య ఒప్పందము

43 అందుకు లాబాను-ఈ కుమార్తెలు నా కుమార్తెలు, ఈ కుమారులు నా కుమారులు, ఈ మంద నా మంద, నీకు
కనబడుచున్నది అంతయు నాది, ఈ నా కుమార్తెలనైనను వీరు కనిన కుమారులనైనను నేడు నేనేమి చేయగలను? 44 కావున నేను
నీవును నిబంధన చేసికొందము రమ్ము, అది నాకును నీకును మధ్య సాక్షిగా ఉండునని యాకోబుతో ఉత్తరమియ్యగా 45 యాకోబు
ఒక రాయి తీసికొని దానిని స్తంభముగా నిలువబెట్టెను. 46 మరియు యాకోబు-రాళ్లు కూర్చుడని తన బంధువులతో చెప్పెను. వారు
రాళ్లు తెచ్చి కుప్పవేసిరి; అక్కడ వారు ఆ కుప్పయొద్ద భోజనము చేసిరి. 47 లాబాను దానికి యగర్ శాహదూతా (సాక్షి కుప్ప) అను
పేరుపెట్టెను. అయితే యాకోబు దానికి గలేదు (సాక్ష్య మిచ్చే రాళ్ల కుప్ప) అను పేరు పెట్టెను. 48 లాబాను-నేడు ఈ కుప్ప నాకును
నీకును మధ్య సాక్షిగా ఉండునని చెప్పెను. కాబట్టి దానికి గలేదను పేరు పెట్టెను. మరియు - మనము ఒకరికొకరము దూరముగా
నుండగా యెహోవా నాకును నీకును మధ్య జరుగునది కనిపెట్టునని చెప్పెను గనుక దానికి మిస్పా(కావలి స్తలం)అను పేరు పెట్టబడెను.
49 అంతట లాబాను-నీవు నా కుమార్తెలను బాధ పెట్టినను, నా కుమార్తెలను గాక యితర స్త్రీలను పెండ్లిచేసికొనినను, చూడుము,
మనయొద్ద ఎవరును లేరు గదా, నాకును నీకును దేవుడే సాక్షి అని చెప్పెను. 51 మరియు లాబాను- నాకును నీకును మధ్య నేను
నిలిపిన యీ స్తంభమును చూడుము ఈ కుప్ప చూడుము. 52 హాని చేయవలెనని నేను ఈ కుప్ప దాటి నీ యొద్దకు రాకను, నీవు ఈ
కుప్పను ఈ స్తంభమును దాటి నా యొద్దకురాకను ఉండుటకు ఈ కుప్ప సాక్షి యీ స్తంభమును సాక్షి. 53 అబ్రాహాము దేవుడు నాహోరు
దేవుడు వారి తండ్రి దేవుడు మన మధ్య న్యాయము తీర్చునని చెప్పెను. అప్పుడు యాకోబు తన తండ్రియైన ఇస్సాకు భయపడిన దేవుని
తోడని ప్రమాణము చేసెను. 54 యాకోబు ఆ కొండమీద బలి యర్పించి భోజనము చేయుటకు తన బంధువులను పిలువగా వారు
భోజనము చేసి కొండమీద ఆ రాత్రి వెళ్లబుచ్చిరి. 55 తెల్లవారినప్పుడు లాబాను లేచి తన కుమారులను తన కుమార్తెలను ముద్దు
పెట్టుకొని వారిని దీవించి బయలుదేరి తన ఊరికి వెళ్లిపోయెను.

***Their covenant at Galeed.*** 31:43 And Laban answered and said unto Jacob, *These* daughters *are* my daughters, and *these* children *are* my children, and *these* cattle *are* my cattle, and all that thou seest *is* mine: and what can I do this day unto these my daughters, or unto their children which they have born? 31:44 Now therefore come thou, let us make a covenant, I and thou; and let it be for a witness between me and thee. 31:45 And Jacob took a stone, and set it up *for* a pillar. 31:46 And Jacob said unto his brethren, Gather stones; and they took stones, and made an heap: and they did eat there upon the heap. 31:47 And Laban called it Jegar-sahadutha: but Jacob called it Galeed. 31:48 And Laban said, This heap *is* a witness between me and thee this day. Therefore was the name of it called Galeed; 31:49 And Mizpah; for he said, The LORD watch between me and thee, when we are absent one from another. 31:50 If thou shalt afflict my daughters, or if thou shalt take *other* wives beside my daughters, no man *is* with us; see, God *is* witness betwixt me and thee. 31:51 And Laban said to Jacob, Behold this heap, and behold *this* pillar, which I have cast betwixt me and thee; 31:52 This heap *be* witness, and *this* pillar *be* witness, that I will not pass over this heap to thee, and that thou shalt not pass over this heap and this pillar unto me, for harm. 31:53 The God of Abraham, and the God of Nahor, the God of their father, judge betwixt us. And Jacob sware by the fear of his father Isaac. 31:54 Then Jacob offered sacrifice upon the mount, and called his brethren to eat bread: and they did eat bread, and tarried all night in the mount. 31:55 And early in the morning Laban rose up, and kissed his sons and his daughters, and blessed them: and Laban departed, and returned unto his place.